# పాఠశాలకు ప్రింటర్ బహుకరణ




భువనగిరి, మేజర్‌న్యూస్ : మండలంలోని గౌస్‌నగర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల అవసరాల కొరకు కొంతం అంకిరెడ్డి కుమారుడు కొంతం వెంకటరాంరెడ్డి రూ. 25,000/- విలువ గల హెచ్.పి. 12.6 ఎన్.డబ్ల్యూ. ప్రింటర్‌ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సైదా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేశం, మాజీ ఎస్ఎంసి చైర్మెన్ గడసందుల సత్తయ్య, గ్రామ పెద్దలు చీర్మ మల్లారెడ్డి, పల్లెర్ల శంకర్, గడసందుల రవీందర్, అరిగ శంకర్, బండా బిక్షపతి, పల్లెర్ల శంకర్, కొమ్ము మల్లయ్య, ఉపాధ్యాయులు గడ్డమీది పాండు, చాట్ల సుధాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 07, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం 39వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం ఐదు గంటలకు బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ భద్రావతి భావన స్వామి వార్ల రథోత్సవము ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవ కార్యక్రమాన్ని గోశిక ధనంజయ-లక్ష్మీ

మిగతా 2లో

# ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ దాఖలు





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా గురువారం ముగ్గురు అభ్యర్థులు వారి నామినేషన్లను దాఖలు చేసినట్టు నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం నామినేషన్లు వేసిన వారిలో ప్రజావాణి పార్టీ తరఫున లింగిడి వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని, స్వతంత్ర అభ్యర్థులుగా అర్వ స్వాతి, చాలిక చంద్రశేఖర్లు చెరో సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కలెక్టర్ ఉన్నారు.

# మిషన్ పరివర్తన-యువతేజం కబడ్డీ పోటీలు ప్రారంభించిన ఎస్పీ శరత్ చంద్ర పవర్

## క్రీడలతో యువతలో స్నేహ భావం పెరుగుతుంది





హాలియా, మేజర్‌న్యూస్ : మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను హాలియా మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ప్రారంభించి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన క్రీడల వల్ల గ్రామీణ యువతకు పోలీసులకు మధ్య స్నేహ భావం పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా యువత చెడు మార్గంలో పక్కదారి పట్టకుండా సక్రమ మార్గంలో ఉండేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతుందని అన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమని ఆటలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మిషన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా యువత ఉత్సాహవంతంగా అన్ని మండలాల పరిధిలో కలిపి దాదాపు 370 టీమ్ లు నమోదు చేసుకోవడం జరిగిందనీ వీరందరికీ మండల, డివిజన్ పరిధిలో నిర్వహించి గెలుపొందిన జట్లను జిల్లా స్థాయిలో నిర్వహించబడతాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు హలియ సిఐ జనార్ధన్ గౌడ్, యస్.ఐలు గోపాల్ రావు, ప్రసాద్, ఐడి పార్టీ శ్రావణ్ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు యువత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరు ధరించాలి

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు

## కోదాడలో చేనేత హస్తకళ ప్రదర్శన, అమ్మకం ప్రారంభం


కోదాడ, మేజర్‌న్యూస్ : మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల టిటిడి కళ్యాణమండపం నందు ఏర్పాటుచేసిన చేనేత హస్తకాల ప్రదర్శన మరియు అమ్మకమును వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రదర్శనలో చేనేత దుస్తులు రకరకాల మోడల్స్‌లో తక్కువ ధరకే లభిస్తాయని నేటి నుండి ఈనెల 20 వ తారీఖు వరకు 15 రోజులపాటు నిర్వహించే ఈ ప్రదర్శన అమ్మకములను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో

# ఈ నెల 8 నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభం

### – 11 నుండి 16వ వరకు ఫణిగిరి గుట్టవద్ద కళ్యాణోత్సవాలు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్ న్యూస్ ః పట్టణంలో వేంచేసి యున్న శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 8 నుండి నాలుగు రోజుల అధ్యయ నోత్సవాలు, పట్టణ పరిధిలోని ఫణిగిరి గుట్ట వద్ద స్వయం వక్తగా వెలసి భక్తుల పూజలు అందుకుంటున్న శ్రీ సీతారాచంద్ర స్వామి కళ్యాణత్సవాలుఈ నెల 11 నుండి 16 తేదీ వరకు జరగనున్నాయని ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్స వాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో, మామిడి తోరణాలతో సాంప్రదాయ బద్ధంగా వేడుకలను ఘనంగా జరిపేందుకు సన్నాహాలు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. 11వ తేదీన స్వామివారిని గట్టుపైకి వేంచేస్తారని,12వ తేదీన రాత్రి 108 దివిటీలతో ఎదుర్కోలు ఉత్సవం, అదేరోజు రాత్రి 12 గంటలకు స్వామివారు పెద్ద గరుడ వాహనంపై, అమ్మవారు గజవాహనంపై ఎదుర్కోలు ఉత్సవం కన్నుల పండుగగా జరుగు తుందని, కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగు తుందని,13వ తేదీన సీతారామచంద్ర స్వామి వారి కమిటీ సభ్యులకు అన్నదానం,గీత గోవిందం, అన్నమయ్య భజన మండలి వారిచే భక్తిరస కీర్తనలతో భజనకార్యక్రమం,14వ తేదీన సప్తస్వర శ్రీనివాస భజన మండలి వారి సాంప్రదాయ భజన కీర్తనల కార్యక్రమం, చక్రపెరుమాళ్లు పల్లకిలో వేంచేసి గట్టు పై నుండి న గరానికి వేంచేసి చక్రస్నానం వైదిక కార్యక్రమాలను అర్చకులు నిర్వహించ నున్నారని,15వ తేదీన గట్టుపై నుండి పట్టణానికి స్వామివారు మేళ తాళాలతో భాజ భజంత్రీలతో వేంచేస్తారని,16వ తేదీన వేణుగోపాలస్వామివారి దేవాలయంలో రైతు మహిళా భక్తులచే నిర్మించ బడిన అద్దాల మండపంలో ఊంజల్ సేవ నిర్వహించ నున్నట్లు తెలిపారు.స్థానాచార్యుల కుటుంబ సభ్యులు, కళాకారులు,సాంప్రదాయ కీర్తనలతో, అన్నమయ్య, రామదాసు,పాటలతో పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయని ఆయన తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన సోమారం వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి మృరాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కొమురె శ్రీకాంత్ యాదవ్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీల ఫోరం మాజీ అఅధ్యక్షులు గోరుకంటి బాలచందర్ గౌడ్,బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,గ్రామశాఖ అధ్యక్షుడు బెజవాడ సతీష్,సోమారం శంకర్,చంద్రయ్య,స్వామి,వైకుంఠం,మల్లయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సహకారంతో బునాదిగాని కాల్వలో

# గుర్రపుడెక్క ఆకు తొలగింపు



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి తన సొంత నిధుల ద్వారా బునాదిగాని కాల్వలో పేరుకపోయిన గుర్రపుడెక్క ఆకులను తొలగించడానికి గురువారం మండలంలోని రాఘవాపురం గ్రామం నుండి జేసీబీ సహాయంతో ప్రాంభించారు. గుర్రపుడెక్క ఆకులు,కంపచెట్లు తదితర చెత్తచేదారం తొలగింపు పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బునాదిగాని కాల్వ ద్వారా సాగు చేసే రైతులకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ఎల్లవేళ్లలా అండగా ఉంటారని,రైతుల సంక్షేమమే ఎమ్మెల్యే ధ్యేయమని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురుకావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,పీఏపీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి, బీబీనగర్ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, నాయకులు మన్నె బాలరాజ్ గౌడ్, ఎండి అక్బర్, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలను నిఖిల్ రెడ్డి, సోమ శివకుమార్, పల్ల భాస్కర్ రెడ్డి, రవి, నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా 45వ మహాసభలను జయప్రదం చేయాలి



దామరచర్ల,మేజర్‌న్యూస్ః ఈ నెల 17,18 తేదీల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ) మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ విద్యార్థులు,మేధావులు,యువతను కోరారు. గురువారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు పరిస్థితి అయోమయంగా ఉందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు అనేకమైన విద్యారంగ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యల ను పరిష్కరించడంలోప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహాసభల్లో విద్యారంగ సమస్యలపై విద్యార్థులతో చర్చించడంతో పాటు భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధం అవుతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అమీన్, విఘ్నేష్, అభిషేక్, విశాన్,మహేష్,హర్షిత, పింకీ, అశ్వీని, త్రివేణి, ప్రియాంక, అంకిత పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

దంపతులచే ప్రారంభించారు. స్వామివారి రథాన్ని పురపాలక పురవీధులలో అంగ రంగ వైభవంగా ఊరేగింపు చేశారు. భజన మండలి సభ్యులచే భజనలు సంకీర్త నలతో కోలాటాలతో స్వామివారి ఊరేగింపు తీశారు. ఈ కార్యక్రమంలో శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహ, ప్రధాన కార్యదర్శి గోశిక భావన ఋషి, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, బడుగు సుజాత– నరసింహ, సహ కార్యదర్శి వనం హరికృష్ణ, కోశాధికారి సుంచు రాజు, సాంస్కృతిక కార్యదర్శి గోశిక పూర్ణచందర్, కార్యవర్గ సభ్యులు రుద్ర యాదగిరి, పాపని రామ కృష్ణ, అప్పం జనార్ధన్, నోముల లత– రఘునాథ్,ధర్మకర్తలు బడుగు లక్ష్మయ్య, బడుగు శ్రీరాములు,వనం ధనంజయ, మాజీ వార్డ్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, గోశిక వినయ్, కుమార్, బత్తుల యశ్వంత్, గోశిక భాస్కర్, గోశిక బాలరాజు, భక్త భజన మండలి సభ్యులు గోశిక బిక్షపతి, పోలోజు రాజు, పులిపాటి పుష్పలత, సూరేపల్లి లలిత, పోలోజు కళావతి, గోశిక సులోచన, మూశం ప్రమీల, గోశిక బాల నరసింహ, సంగమహేశ్వర్, దోర్నాల శంకరయ్య, పోలోజు నరసింహ చారి, గోశిక వెంకటేశం భక్తులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువులో వేసిన మోటర్లను తీసేయాలని రైతుల ఆందోళన



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః చెరువుల్లో వేసిన మోటర్లను తక్షణమే తొలగించాలని రైతులు గురువారం ఆందోళన చేశారు. మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో ఉన్న పెద్దచెరువు, దొడ్డకుంట చెరువుల్లో కొంత మంది రైతులు అక్రమంగా మోటర్లు వేసి పొలాలకు నీరు పారించడం సరైంది కాదన్నారు. ఇప్పటికే రెండు చెరువుల్లో నీరు అడుగంటిపోయాయని, సుమారుగా 200 ఎకరాల పొలాలు ఎండిపోయే దశలో ఉన్నాయని అన్నారు. పొలాలు పొట్టకు వచ్చే దశలో కొంతమంది జెసీబీలతో చెరువులో కాల్వ తీసి పెద్ద మోటర్లు వేసి నీటిని తీసుకుపోవడంతో బోర్లు పోయక, బావుల్లో నీళ్ళులేక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీ బోర్లు తగ్గిపోవడంతో గ్రామస్తులకు నీటికి తిప్పలు ఏర్పడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. పశువులకు తాగేందుకు నీరు లేక అల్లాడుతున్నాయని అన్నారు. తక్షణమే మోటార్లను తీసివేసి రైతుల పొలాలను చేతికి వచ్చేలా చూడాలని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ది రాజశేఖర్, ఎక్కటి వెంకట్‌రెడ్డి, కొనకంచి శ్రీనివాస్, కనకయ్య, నాగయ్య, గోపి, వెంకన్న, వీరబాబు, సైదులు, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 2వ ఏఎన్ఎంలను తక్షణమే రెగ్యులర్ చేయాలి

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః గత 18 సంవత్సరాలుగా పిహెచ్‌సి, యుపి హెచ్‌సిలలో 2వ ఏఎన్ఎంలుగా రాష్ట్ర ప్రభుత్వానికి సేవలందిస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిఎం అండ్ డిహెచ్ఓ కోటాచలంకి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి 2 ఏఎన్ఎంల జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వెట్టిచాకిరి చేస్తూ చాలీచాలని జీతాలతో కాలంతో పరుగెడుతూ అనేక సందర్భాల్లో నోటిఫికేషన్లు కావాలని ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినప్పటికి స్పందించని ప్రభుత్వాలు నోటిఫికేషన్లు సీనియార్టి విలువ లేకుండా గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయకుండా నోటిఫికేషన్ పేరుతో కాలయపన చేస్తున్నారని అన్నారు. తక్షణమే నోటిఫికేషన్‌లో ఇచ్చిన ఉద్యోగులు కాకుండా అదనంగా పోస్టుల ను మంజూరు చేసి వారిని నియమించాలని ఎలాంటి అర్హత పరీక్షలు లేకుండా నింపాలన్నారు. 100శాతం గ్రాస్ శాలరీ పరీక్ష అర్హత లేనివారికి 10లక్షల లైఫ్ టైం గ్రాడ్యుటి, 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, 7 నెలల పిఆర్సీ అవసరమున్న వారికి ట్రాన్స్‌ఫర్ లాంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కమిటిల పేరుతో కాలయాపన చేస్తూ సమస్యల పరిష్కరించలేని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 17 నుండి అన్ని రకాల నిరసన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందన్నారు. లేనియెడల నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం నాయకురాల్లు టి గోపమ్మ, పి పద్మావతి, బి రాధకుమారి, ఎం.నర్సమ్మ, యం.జయసుధ, సల్వాది నిర్మల, కె.లక్ష్మి, కె వెంకటరమణ, వై ఉమారాణి, ఏ పద్మ తదితరులు పాల్గొన్నారు.



# కులగణన దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టం

## - సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## - పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, టిపిసిసి జాయింట్ సెక్రటరి ఎం.డి అజీజ్‌పాషా



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : కులగణన దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, టిపిసిసి జాయింట్ సెక్రటరి ఎం.డి అజీజ్‌పాషాలు అన్నారు. ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో పారదర్శకంగా బీసీ కులగణన నిర్వహించి, అసెంబ్లీ కులగణన జాబితాను ప్రజల ముందు ఉంచే ప్రక్రియలో కీలక పాత్ర పోషించడంలో,బీసీ కులగణన ప్రక్రియను విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్,దామోదర రాజనరసింహా, సీతక్క చిత్రపటాలకు పట్టణంలోని ఇందిరాభవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వారు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపిస్తుందన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం సీట్లు అమలుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి చే యనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ బీసీ కమిటీ అధ్యక్షులు పుప్పాల రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లయ్య,సమ్మెట సుబ్బరాజు,చిట్యాల అమర్ నాథ్‌రెడ్డి, జక్కుల నరేందర్,తేజావత్ రాజా, కారింగుల వెంకటేశ్వర్లు,మోదాల సైదులు, తెప్పని యలమంద,జక్కుల శంభయ్య,కంకణాల పుల్లయ్య, బొడ్డు గోవిందరావు,బెల్లంకొండ శ్రీను, పెద్దబ్బాయి, కందుల వెంకటేశ్వర్లు, ముస్తాషా, గంజి శివ, క్రాంతికుమార్, యూసూఫ్, వెంకటేశ్వర్లు, పాలకూరి లాలు, చెనగాని బాలకృష్ణ పాల్గొన్నారు.

# డార్విన్ జీవపరిణామ సిద్ధాంత ఆవశ్యకత పై విద్యార్థులకు అవగాహన




హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో సైన్స్ వారోత్సవాలలో భాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డార్విన్ జీవపరిణామ సిద్ధాంత ఆవశ్యకతపై జనవిజ్ఞాన వేదిక నాయకులు దుర్గాప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన సంతానోత్పత్తి ఎలా జరిగింది ఏకకణ జీవి నుండి నేటి మానవుని వరకు జీవపరిణామ క్రమాన్ని వివరించారు. మానవ ప్రగతికి సైన్సే కారణమన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందించడానికి అధ్యాపకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, అధ్యాపకులు బాలసైదులు, జక్కుల రమేష్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం అందచేత

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్: పట్టణంలోని 14వ వార్డుకు తిలకనగర్‌కు చెందిన అసోదు బాయమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది.కాగా గురువారం అంబేద్కర్ విగ్రహదాత తుమ్మకొమ్మ బాలరాజు



కుటుంబం తరపున అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో బాయమ్మ కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కోలపూడి యోహాన్ మాట్లాడుతూ 14 ,15 వార్డులో ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ తరపున ఆర్థిక సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇమ్మానియేల్, ఏసురత్నం, ఇర్మియ, కళ్యాణ్, దయాకర్,బాబురావు, వసంత్ కుమార్, కాంతయ్య,బెంజిమెన్, అశోక్, అబ్రహం, ఇశ్రాయేల్, డేవిడ్,రాజా, దేవదానం, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ఇమ్మడి సోమనర్సయ్యను నియమించాలి



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి సోమనర్సయ్యను నియమించాలని జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా కోదాడకు చెందిన వెంపటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని కోరారు. అదేవిధంగా సంఘంలో రెండో ముఖ్య పదవి అయిన ప్రధాన కార్యదర్శి పదవిని సూర్యాపేట డివిజన్‌కి కేటాయించాలన్నారు. వర్తక వ్యాపార పరంగానే కాకుండా అన్ని రకాలుగా ముఖ్య కేంద్రమైన జిల్లా కేంద్రంకు అనేక మంది బీద, పేద ఆర్యవైశ్యులు వచ్చి ఇక్కడి ప్రముఖుల సహాయ సహకారాలు పొందుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య ప్రముఖులు అందరూ పట్టణంలో జరిగే అన్ని కార్యక్రమాలకు చేయూతనిచ్చి అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. పలు ముఖ్య విషయాలను పరిగణలోకి తీసుకొని ప్రధాన కార్యదర్శి పదవిని తాము కోరుకున్న విధంగా కేటాయించాలన్నారు. అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు అందిస్తున్న ఇమ్మడి సోమనర్సయ్యకు పదివిని కేటాయించడం సబబుగా తాము భావిస్తున్నట్లుగా వివరించారు. తమ అభిప్రాయాలను గౌరవించి జిల్లాలో సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సూర్యాపేట డివిజన్‌కు ప్రధాన కార్యదర్శి పదవిని కేటాయించకపోతే తమ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సింగిరికొండ రవీందర్, తోట శ్యాంప్రసాద్, తాటికొండ సీతయ్య, మీలా వంశీ, మంచాల రంగయ్య, కలకోట లక్ష్మయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, పబ్బతి వేణుమాధవ్, వెంపటి పురుషోత్తం, రాచకొండ శ్రీనివాస్, వెంపటి శబరినాథ్, బిక్కుమల్ల కృష్ణ, గుండా శ్రీధర్, బెలిదె శ్రీనివాస్, వంగవీటి రమేష్, గుడుగుంట్ల విద్యాసాగర్ చల్లా లక్ష్మయ్య, వెంపటి రవితేజ, చింత వెంకన్న, మంచాల శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, శ్రీరంగం రాము, భానుతేజ, తప్సి అనిల్‌కుమార్, బచ్చు పురుషోత్తం, పెనుగొండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలను ఇప్పించాలని వినతి



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావల్సిన వాహనల సబ్సిడిలు రాక ఇబ్బంది పడుతున్నారని బకాయిలను ఇప్పించాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ గౌరవ చైర్మన్ బక్కి వెంకటయ్యకి గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరావతం బాలు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వంతో మాట్లాడి సబ్సిడీలు వచ్చేలా చేయాలని విన్నవించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ స్టేట్ సెక్రటరీ బానోత్ సురేష్ నాయక్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, బానోత్ భగవాన్ నాయక్, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవోపేతంగా శ్రీ మార్కండేశ్వర స్వామికి సహస్ర ఘటాభిషేకం

## స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ 48వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారము దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శ్రీ మార్కండేశ్వర స్వామికి సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టై అండ్ డై అసోసియేషన్ సౌజన్యంతో సహస్ర ఘటాభిషేకం కార్యక్రమంలో మహిళా భక్తులు స్థానిక టూరిజం పార్కు నుండి బిందెలతో గంగా జలాన్ని డబ్బు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి శ్రీ మార్కండేశ్వర స్వామికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తడక వెంకటేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్, దేవాలయ ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ,కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ, జిట్ట చంద్రమౌళి, మెరుగు యతినందం, నక్క రామచంద్రం, ఆటిపాముల నాగేష్, పెండం పాండు, బడుగు బాలమణి, గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్ట బత్తిని శిరీష, దేవాలయ అర్చకులు దోర్నాల కృష్ణ పంతులు, అర్చక సలహాదారులు రుద్ర పాండురంగ శాస్త్రి, నాయకులు, వివిధ సంఘాల సభ్యులు,వివిధ భజన మండలి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# PUBLIC NOTICE

Our claint Syed Parveen, W/O Latheef Resident of jalalpur are intend to purchase house land property which is located at Jalalpur village Bhoodan pochampalli mandal yadadri district, 508284 Telangana, house number 1-1-1-A10, land area sizes 163 square yards from Bhairu Radhamma alias Kausalya, wife of Bhairu lingamayya and there sons Dhananjay goud, Bhairu Ashok goud, Satish Kumar Goud, if any person or person's having any right , title or intrest by way of Inhentance or claim against the said property/ house/ land should send their claims in writing to the undersigned along with the documentary evidence in support of claim their of with in 15 day's of publication the said notice, Tailing which claims if any shall be deemed to have been waived.

***P. Eswar reddy Advocates,***
***cherlapalli,hyderabad, 500052,***
***phone no. 6305836801***

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాని కై

# ఓటు హక్కు వినియోగించుకోవాలి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఉపాధ్యాయుల హక్కుల సాధనకై రాజీలేని పోరాటం చేయదలచిన తపస్ బలపరిచిన ఉమ్మడి నల్గొండ -వరంగల్ -ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నాయకులు ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 27వ తేదీన జరిగే ఉమ్మడి నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ భావాలను కలిగిన ప్రతి ఒక్కరు పులి సరోత్తం రెడ్డికి ఉపాధ్యాయులు గెలిపించుకోగలరని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కై ఆలోచించి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, మాజీ మండల,మున్సిపల్ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, నాయకులు కట్ట కృష్ణ,ఉబ్బు బుచ్చయ్య, రాధారపు సత్తయ్య,దిండు భాస్కర్, పబ్బు వంశీ, అల్మాసిపేట గౌతమ్, ఉప్మాగుల నాగరాజు, వనం ధనంజయ, రవీందర్ చెన్నగొని శివప్రసాద్ దూసరి శివసాయి, బుడ్డ సురేష్ నాయకులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బొల్లం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన పిడమర్తి చిరంజీవి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు, రాష్ట్ర స్వేరోస్ సంఘం నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌లు హైదరాబాదు నుండి గణపవరం గ్రామానికి వచ్చి చిరంజీవి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిరంజీవి అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. పేరుస్తున్న స్వేర్ స్ సంగం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎం హెచ్ఓ గాజుల చంద్రశేఖర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని రకాల రికార్డ్స్ ను



తనిఖీ చేశారు. హైపర్ టెన్షన్,డయాబెటిస్,క్యాన్సర్ కేసుల వివరాలను, అభా కార్డ్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఓఎన్ సిడి,మండల వైద్యాధికారి ఆశ్రిత రెడ్డి, సిహెచ్ఓ చరణ్ నాయక్, ఎస్ ఓ వీరయ్య, హెచ్ ఇ ఓ సాంబశివరావు, పిహెచ్ఎన్ తారమ్మ, హెచ్ ఎస్ చిన్ని, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువతలో క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకే

# మిషన్ పరివర్తన్ యువతేజం

### - చండూరు సీఐ ఏ.వెంకటయ్య

### - మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



మునుగోడు, మేజర్‌న్యూస్ : యువతలో క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకే మిషన్ పరివర్తన్ యువతేజం అని చండూరు సీఐ ఏ.వెంకటయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ క్రీడలలో నైపుణ్యం పెంపొందించుకోవాలని కోరారు. కబడ్డీలో ప్రతిభ కలిగిన క్రీడాకారులు డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి వెళ్ళడానికి చక్కటి సువర్ణ అవకాశం జిల్లా పోలీసు శాఖ కల్పించిందన్నారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమని స్నేహపూరితంగా అడలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ శ్రీనివాసులు, పిఈటి తది తరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలి

### - జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన డిఏమ్‌హెచ్ఓ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి అని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన డిప్యూటీ డిఎంహెచ్ఓతో కలిసి ఐఎల్ఆర్, డిఎఫ్, స్టాక్, వాచ్ రిజిస్ట్రేషన్‌లను పరిశీలించారు. యెట్టి పరిస్థితిలోను గడువు తేదీ ముగిసిన మందులను రోగులకు ఇవ్వరాదన్నారు. ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని ఫార్మసిస్టులకు సూచించారు. రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే విధంగా వాళ్ళలో నమ్మకం కలిగే విధంగా మెరుగైన చికిత్సను అందించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మండల వైద్య అధికారులు డాక్టర్ మాధురి,డాక్టర్ నర్మద, ట్రైనీ డాక్టర్‌లు ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

# శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎడ్ల పందాలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం ముసంగి గ్రామంలో గురువారం రోజున శ్రీ పార్వతీ జడల రామలింగస్వామి జాతర మహోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎడ్ల పందెం పోటీలు గోలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముసంగి గ్రామ దాతల సహకారంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలను గోలి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ప్రారంభించారు. రాష్ట్రస్థాయి తెలంగాణ ఎడ్ల పందెం పోటీల్లో ఆరు జతలు పాల్గొన్నాయి ప్రత్యేక ఆకర్షణగా కోదాడ శాసన సభ్యురాలు నల్లమల పద్మావతి రెడ్డి ఎడ్ల జతలు నిలిచాయి. హనుమాన్ టాక్టర్స్ సోలిస్ డీలర్ నర్సిరెడ్డి, మేనేజర్ కంసానిఈదయ గౌడ్, మల్లె పెల్లి షో రూమ్ వారు సొలిస్ కంపెనీ ట్రాక్టర్‌తో బండ గుంజుటకు సహకరించారు. ఈ కార్యక్రమంలో గోలి శివకుమార్, గోలి మల్లికార్జున్, ప్రవీణ్, గ్రామ ప్రజలు రైతులు యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరి, మేజర్‌న్యూస్ : కేంద్ర బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టానికి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని, అన్ని వర్గాల అభివృద్ధికి సరైన నిధులు కేటాయించాలని ఈ నెల 10న హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాలో వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, కార్మికులు కర్షకులు, వృత్తిదారులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామంలో వ్యవసాయ కూలీల స్థితిగతులను అధ్యయనం చేస్తూ, సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తు పథకాన్ని ఎత్తివేయాలని కుట్రను చేస్తుందని విమర్శించారు. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో 2 లక్షల కోట్లు రూపాయలు కేటాయించవలసిన గ్రామీణ ఉపాధి చట్టానికి కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చాలా దారణమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి, సామాజిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, మండల నాయకులకు కే . ఆంద్రయ్య , కే. నర్సింహ, కే. స్వామి, కే. పెద్దమ్మ, కే. సునంద, కే. మైసమ్మ, పి. రేణుక, ఎన్. లక్ష్మమ్మ, కే. చంద్రమ్మ, వై. సావిత్రి, ఎన్. సంతోషా పాల్గొన్నారు.



# సిపిఎం మండల సర్వసభ్య సమావేశం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలపై బిజెపి వైఖరి నిరసిస్తూ గ్రామ గ్రామాన సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధం కావాలని కార్యకర్తలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి జహంగీర్ పిలుపునిచ్చారు.చౌటుప్పల మండల కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.జహంగీర్ మాట్లాడుతూ భీమా రంగంలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశం ఇచ్చి పూర్తిగా జీవిత బీమాను ప్రైవేటీకరణ చేశారని అన్నారు. ఉపాధి హామీనిధులు 83 వేల కోట్లకు గురించి క్రమేపి ఉపాధి హామీ ఎత్తి వేసుకుంటూరని తెలిపారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా పదివేల కోట్లు తగ్గించారని వాపోయారు. ఎరువుల సబ్సిడీకి 11 వేల కోట్ల కోత విధించారని అన్నారు. దళితులకు 16% నిధులు కేటాయించాల్సి ఉండగా ఐదు శాతం కేటాయించారని, గిరిజనులు కేవలం రెండు శాతం నిధులు కేటాయించారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, మండల కార్యవర్గ సభ్యులు తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, చింతల సుదర్శన్, మండల కమిటీ సభ్యులు పల్లె మధు కృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, కొండే శ్రీశైలం, బోదాసు వెంకటేశం, మీసాల శ్రీను, చెరుకు లక్ష్మమ్మ, రోడ్డ సోని, కొంతం సుశీల తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేదల కడుపు కొట్టి సంపన్నులకు దోచి పెట్టే విధంగా ఉన్న బడ్జెట్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025-2026 బడ్జెట్ పేదల కడుపుకొట్టి సంపన్నులకు దోచిపెట్టే విధంగా ఉందని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. గురువారం మోత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మికులకు, కర్షకులకు, మహిళలకు, సామాన్య ప్రజలకు వ్యతిరే కంగా, సంపన్న వర్గాలకు, పెట్టుబడి దారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేవి ధంగా ఉందన్నారు. ప్రజలకు కొనుగోలు శక్తిని పెంచే ప్రతిపాదన కాని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించి సామాన్య ప్రజలకు లాభం చేకూర్చేలా ఏ ఒక్క అంశం లేదని విమర్శించ్చారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణా రాష్టనికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులు తేవడంలో తెలంగాణ బీజేపీ పూర్తిగా విఫలమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, సోమరాజు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండలంలోని రాగి బావి గ్రామానికి చెందిన పెసరు అశోక్ రెడ్డి(54) కీటక క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నాగరాజు గురువారం విలేకరులకు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రాగిబావి గ్రామానికి చెందిన అశోక్ రెడ్డి మద్యానికి బానిసై బుధవారం రాత్రి ఇంట్లో ఉన్న కీటక పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, మృతుని భార్య అనిత అతని భువనగిరి ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎస్ఐ పసుపులేటి మదు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా పోలీసు శాఖ వారి ఆధ్వర్యలో 'మిషన్ పరివర్తన్- యువతేజం' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో (మోడల్ స్కూల్) నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను గురువారం గుర్రంపోడు ఎస్ఐ పసుపులేటి మదు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువత దృఢంగా తయారవడానికి, మానసీకొల్లాసానికి ఎంతగానే ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటీ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



మోతే, మేజర్‌న్యూస్ : ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతుల పంట పొలాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు అన్నారు. గురువారం మోతే మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ పరిధిలో వేలాది ఎకరాలు వరి నాట్లు వేశారని అన్నారు. నాట్లు పూర్తి అయిన నాటినుండి ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్ల రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని దీంతోపంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ కాలువకు నీరు వదిలినప్పుడు కోదాడ నియోజకవర్గంలోని మోతే, నడిగూడెం, మునగాల మండలాలకు నీరు రావడం లేదన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి కాలువచివరి భూములకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, కాంపాటి శ్రీను, బూడిద లింగయ్య, నాగం మల్లయ్య, బానోతు లచ్చిరాం, చర్లపల్లి మల్లయ్య, సోమ గాని మల్లయ్య, దోసపాటి శ్రీను, కొండ భాస్కర్, షేక్ జహీనాభి, మండల ప్రజా సంఘాల నాయకులు వెలుగు మధు, ములుకూరి మణెమ్మ, ఎర్రబోయిన మాల్సూర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మహారాజ్ జయంతిని సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఈ నెల 15వ తేదీన జరగనున్న గిరిజనుల ఆరాధ్యా దైవమైన శ్రీసంత్‌సేవాల్ మహారాజ్ జయంతిని ఐచ్చిక సెలవుదినంగా కాకుండా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ రవీందర్‌నాయక్ స్థానికంగా గురువారం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతికి జిల్లాకు కోటి రూపాయలను నిధులు ప్రకటించాలని, నియోజకవర్గ కేంద్రంలోనే కాకుండా మండల కేంద్రాల్లో జయంతి ఉత్సవాలు జరుపుకునే విధంగా నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత సంవత్సరం జయంతికి పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని కోరారు. జయంతి మరో వారం రోజులు ఉన్నప్పటికి ఇప్పటికి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు కేటాయించాలన్నారు.

# చంద్రయ్య మృతి బాధాకరం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గంలోని నేరడుగొమ్ము మండలం పేర్వాల గ్రామానికి చెందిన సటి చంద్రయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు అన్నారు. గురువారం పేర్వాల గ్రామంలో సటి చంద్రయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్ధించారు. కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, చేపూరి చెన్నయ్య, నంది వెంకటయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిఐని సస్పెండ్ చేయాలని న్యాయవాదుల విధుల బహిష్కరణ



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది గంధం శివపై హనుమకొండ ట్రాఫిక్ సిఐ, అతని అనుచర కానిస్టేబుళ్లు దురుస్తుగా ప్రవర్తించి భౌతిక దాడికి పాల్పడి నందు వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కోర్టు ఆవరణలో గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలియజేశారు. ఈ సంద ర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చట్టానికి విధేయులుగా తమ విధులను చట్టప్రకారం నిర్వహిస్తున్న న్యాయవాదులపై పోలీసుల దౌర్జన్యం గర్హనీయమన్నారు. దాడికి పాల్పడిన పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.తమ విధుల బహిష్కరణకు న్యాయమూర్తులు సహకరించాలని కోరుతూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్ర సాద్‌లకు వారు వినతిపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు శ్రీనివాసరావు, యాదగిరి, అంజయ్య, నాగార్జున, రమణారెడ్డి, అంజయ్య, యాదగిరి,విజికె మూర్తి, యాదగిరి, రామలక్ష్మారెడ్డి, నరేష్, రాఘరావు, నగేష్‌రాథోడ్, లతీఫ్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు,రమేష్,శ్రీనునాయక్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

**▶▶ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ▶▶ మండల కేంద్రంలో బీఆర్ఎస్ విసృత స్థాయి సమావేశం ▶▶ పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్**



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06) : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని దండేట్కర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ తో కలిసి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ఏ సమయంలోనైనా వచ్చే అవకాశం ఉన్నందున పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉన్నదని, ప్రజలు మళ్లీ కేసీఆర్‌నే కోరుకుంటున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్పా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతున్నా..ఏ ఒక్క అభివృద్ధి కూడా గ్రామాల్లో కనిపించడం లేదని చెప్పారు. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ దొంగ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేకపోతున్నా కారణంగా ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోయిందన్నారు. ఈ నెల 10వ తేది లోపు అన్ని గ్రామాల్లో సమావేశాలు జరిపి, ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని, భవిష్యత్ అంతా మనదేనని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ మాట్లాడుతూ.. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఏ స్థానిక సంస్థ ఎన్నికలు జరిగినా ప్రజలు ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్క రాంరెడ్డి, నర్సింగ్ వెంకటేష్, మండల అద్యక్షుడు చీరాల రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, పిఏసిఎస్ మాజీ చైర్మెన్ పుల్లారెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ యాదయ్య, మాజీ ఎంపీపీ మంకు ఇందిర, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష, మాజీ ఎంపీటీసీలు సుకన్య, అనిత, నాయకులు జంబుల కిషన్ రెడ్డి, ఆకారం కృష్ణ, మాజీ సర్పంచ్‌లు నాగరాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రఘు, యువజన విభాగం మండల అద్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్త, విద్యార్థి విభాగం మండల అద్యక్షుడు ప్రశాంత్ యాదవ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేయాలి

**- పోస్టులను పెంచాలనే డిమాండ్ చేస్తూ నిరసన - కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు**



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06) : ప్రజా ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేయాలని వారి పోస్టులను పెంచాలని కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శికే చంద్రయాదవ్ ఏఎన్ఎం సంఘం రాష్ట్ర అధ్యక్షులు పద్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ... గత ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేస్తానని హామీ ఇచ్చి గుర్తు చేశారు. ఈనాటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీరి బాధలను అర్థం చేసుకొని వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 18 సంవత్సరాలుగా వీరు ప్రజల కోసం ఆరోగ్య కేంద్రాలలో విలువైన శ్రమను చేసి ప్రభుత్వాలకు అవార్డులు రివార్డులు వచ్చే విధంగా కృషి చేసిన వీరిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. సెకండ్ ఏఎన్ఎం లను అందరిని రెగ్యులరైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నీటి సమస్యకు పరిష్కారం చూపా

**– ఏళ్ల తరబడి ఎదురు చూసిన నీటి సదుపాయం నేటితో అందుబాటులోకి – సంతోషం వ్యక్తం చేసిన బీజేఎంసీ మాజీ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06) : దశాబ్దాల కాలం నుంచి ఎదురు చూస్తున్న ఎదురు చూపుకు నేటితో కాలం చెల్లిందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ అన్నారు. కార్పోరేషన్ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూనే కార్పోరేషన్‌కు నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించడంలో తాను సఫలీకృతమయ్యానని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు మంచినీటి సమస్యకు పరిష్కారం చూపేలా మంత్రి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు మంచినీటిని అందించేందుకు ఎంతగానో కృషి చేశానన్నారు. ఈ మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రభుత్వ పెద్దలతో చర్చించి పరిష్కారానికి చొరవ చూపానన్నారు. కేవలం తనకు దక్కిన సంవత్సరం కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వాటిని పూర్తి చేశానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు మంచినీటిని చేరువ చేశానన్నారు. బడా నాయకులు కూడా చేయలేని పనిని అధికారుల దగ్గరకు వెళ్లి ఒప్పించుకొని ఫిల్టర్ బెడ్స్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇకపై ప్రజల నీటి కష్టం తీరనుందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ, ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి

**నేదునూరు గ్రామస్తులు ఆర్డీవో కార్యాలయంలో వినతి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 06): స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎస్సీ, బీసీలు రిజర్వేషన్లు కల్పించాలని గ్రామస్తులు ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. మండలంలోని నేదదునూరు గ్రామ ప్రజలు గురువారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందిస్తూ... గ్రామంలో స్థానిక ఎన్నికలు వచ్చిన నాటి నుండి ఎస్సీలకు ఒకటి ,బీసీలకు రెండు సార్లు రిజర్వేషన్లతో అవకాశం కల్పించారని అన్నారు. మిగిత అన్ని పర్యాయాలు జనరల్ భ్యర్థులకు కేటాయించారని తెలిపారు. దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరిగిందని, రిజర్వేషన్లతో రాజకీయంగా వెనుకబడిపోయారని ఆవేదన చెందారు. గ్రామంలో 85 శాతం ఉన్న వర్గాలకు అన్యాయం చేస్తే సహించేది లేదని, మా వినతిని మీ ద్వారా ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. మాకు అన్యాయం జరిగితే గ్రామ ప్రజలతో పెద్ద ఎత్తున వంటవార్పుతో నిరసన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇంద్రకంటి రవిందర్ గౌడ్, సాటు మైసయ్యయాదవ్, సోమరాజు వెంకటేష్, వరుణ్, యాదయ్య, శ్రీశైలం,పి.యాదయ్య,శివరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# సామ మహేందర్‌రెడ్డికి అభినందనలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( పిబ్రవరి 06): కందుకూరు మండల బీఆర్ఎస్ నాయకులు సామ మహేందర్‌రెడ్డి నియోజకవర్గం కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా అభినందనలు వెల్లువెత్తాయి. మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, నియోజకవర్గం ఉపాధ్యక్షులు లక్ష్మీనర్సింహరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జయేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తిక్, సోషల్‌మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డిలు మహేందర్‌రెడ్డికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, నాయకులు దర్శన్‌రెడిడ,రవిందర్‌రెడ్డి, సరికొండ వెంకటేష్ గౌడ్, బాల్‌రెడ్డి, సూపర్ కృష్ణారెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షుడు గుయ్యని సామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ రికార్డులు స్వాదీనం



షాదనగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో అక్రమ లే అవుట్‌లు కొనసాగుతున్నాయనే విషయమై గురువారం పంచాయితీ రాజ్ ఉన్నతాధికారులు రికార్డులు తనిఖీ చేశారు. ఇందులో బాగంగా డివిజనల్ పంచాయితీ అధికారి మల్లారెడ్డి గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అన ంతరం గ్రామ పంచాయితీ లే అవుట్‌లకు సంబందించిన రికార్డులను సీజ్ చేసి తమ వెంట తీసుకెల్లారు. గ్రామ పంచాయితీ పరిధిలో ఎలాంటి అక్రమ లేఅవుట్‌లు జరగకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. గ్రామ పంచాయితీ నుండి స్వాదీనం చేసుకున్న రికార్డులను జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయంలో అప్పగించడం జరుగుతుందని, అక్రమ లే అవుట్‌లను గుర్తిస్తే వాటిపై కఠిన చర్యలుంటాయని మండల పంచాయితీ అధికారి కిష్టయ్య తెలిపారు.

# శెట్టిపల్లిలో భక్తిశ్రద్ధలతో సయ్యద్ దావల్ వలీ దర్గా గందోత్సవం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో గురువారం హజ్రత్ సయ్యద్ దావల్‌వలి దర్గా గందోత్సవాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని శెట్టిపల్లి మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఇంటి నుండి గంధాన్ని తీసుకొచ్చి ఊరి సమీపంలో ఉన్న దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనల అనంతరం సమర్పించారు. అనంతరం గ్రామానికి చెందిన షకీల్ ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్, సయ్యద్ దావల్ పాషా, షకీల్, షరీఫ్, షఫీ,నర్సింహ్మా, ముతోజు పెద్దాచారి, సాయి, దినేష్, రంజాన్, షఫీ, మహేష్, జంగయ్య, నాగేష్, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# నింధితులను కఠినంగా శిక్షించాలి..

## కుటుంబానికి రక్షణ కల్పించండి..

## బాధితులను పరామర్శించి కుటుంబ సభ్యులలో మనోధైర్యాన్ని నింపిన

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ఇటీవల హత్యగావించబడిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి నింధితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ అలాగే సభ్యులు బంటి ఇంటికి వెళ్ళి బంటి భార్య భార్గవి, తండ్రి బిక్షం, అక్క శ్వేత, బావ నరేష్‌లను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. బంటి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌కు వెళ్ళి బంటి హత్య కేసు పురోగతిపై చర్చించారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని అలాగే బాధితులకి త్వరగా న్యాయం జరిగేలా చూడాలన్నారు. కేసు వెనక్కి తీసుకుంటే రెండు కోట్ల రూపాయలు ఇస్తామని లేకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు కమీషన్ చైర్మన్‌కి చెప్పగా హత్యలో పాల్గొన్న నింధితులను, బెదిరింపులకు పాల్పడుతున్న దుండగులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఆరుగురు నింధితులను అరెస్టు చేశామని మిగతా వారిని సైతం అరెస్టు చేస్తామని అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డిఎస్పీ రవి లు వివరించారు. బాధిత కుటుంబానికి నాలుగు లక్షల నష్టపరిహారం చెల్లించామని కలెక్టర్ తెలిపారు. కుటుంబాన్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని చట్ట ప్రకారం నిత్యవసర సరుకులు తక్షణ సహాయం అందజేయాలని, పెన్షన్, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అయిదు ఎకరాల భూ పంపిణీ చేయాలని, ఉద్యోగం ఇవ్వాలని చైర్మన్ కలెక్టర్‌ని ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా డివిఎంసి సమావేశం జరుపాలని, ప్రతి నెల చివరన పౌర హక్కుల దినోత్సవం జరుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు, ఆర్డీఓ వేణుమాధవ్, ఎస్సీ సంక్షేమ అధికారి లత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు భిక్షం కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కడారు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సంద్ర శివ అధ్యక్షతన ప్రెస్‌క్లబ్ కమిటిని విస్తరించారు. ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడిగా గుడుగంట్ల భిక్షం, కోశాధికారిగా గణపురం విజయ్, సహాయ కార్యదర్శిగా కుర్ర గోపిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భిక్షం మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. సమాజ అభ్యున్నతికి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులు ముందు ఉండాలన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు ఆయన ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కుక్కడపు గురవయ్య, తాటికొండ లక్ష్మణ్, కొంపెల్లి కృష్ణారావు, చాగంటి వీరయ్య, త్రిపురం లక్ష్మారెడ్డి, మన్నెం రామ్‌రెడ్డి, లక్కమల్ల ఉపేందర్, పెండెం సుందరయ్య, అబ్దుల్,సైదులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర రైతు కమీషన్ చైర్మన్





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన గజ్జి వెంకన్న, మాచారం గ్రామానికి చెందిన బొల్లక సౌదయ్య, దూపాహడ్ గ్రామానికి చెందిన ధరావత్ అంజి నాయక్ రైతులకు చెందిన వివిధ కంపెనీల వరి విత్తనాలు తీసుకువచ్చి రైతులకు 30 రోజుల నారు, నాటు పెట్టిన తర్వాత 30 రోజుల వరి పొలం, మొత్తం 60 రోజులలో వరి పొలం కంకి దశలో పొట్ట దశలో ఉండి, సగం భాగం పొట్ట దశలోకి రాకపోవడంతో విషయాన్ని చరవాణి ద్వారా రైతులు తెలంగాణ రాష్ట్ర రైతు కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డికి తెలపడంతో గురువారం ఆయన పొట్లపహాడ్ గ్రామంలో గజ్జి వెంకన్న వరి పొలాన్ని పరిశీలించి మాట్లాడారు. వరి పొలం 60 రోజులలో పొట్టదశకు రావడం వరి గంటలో సగం వరి పొట్ట దశకు రాకుండా ఉండటం గురించి వ్యవసాయ అధికారులు పరిశీలించి సమగ్ర నివేదిక అందించాలని ఆదికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ఇచ్చే నివేధికను బట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూస్తామని ఆయన అన్నారు. వరి పొలములో సూర్యాపేట జిల్లాతోపాటు ఇదే తరహాలో మరో రెండు జిల్లాలలో కూడా ఇలా జరిగిందని సంబంధిత వ్యవసాయ అధికారుల నివేధిక రాగానే సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు కమీషన్ కమిటి సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మరికంటి భవానిరెడ్డి, భూమి సునీల్, పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, తహశీల్దార్ ధరావత్ లాలూనాయక్, ఏఓ అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి పిన్నమనేని కోటేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ ఆర్తికేశవులు, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శివ నాయక్, సందీప్ రాథోడ్, రామినేని నవీన్, శ్రీను, రాంబాబు, జామా నాయక్, రవీందర్, దొంగరి సైదులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే అధికారులు, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలను నిర్వహించి ప్రతిభను కనబరిచారు. కార్యక్రమంలో ఎంఈవో చత్రునాయక్,హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజల మధ్యన ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న సిపిఐ కార్యకర్తలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు.గురువారం మండల కేంద్రంలో జరిగిన సిపిఐ కార్యవర్గ



సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నిస్వార్ధంగా పనిచేసే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను ఎంపిటిసిలుగా,సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకట్‌రెడ్డి,పంగ సైదులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఉడ్ పాఠశాలకు సీబీఎస్ఈ అనుమతి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని గ్రీన్‌ఉడ్ పాఠశాలకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ద్వారా అనుమతి లభించిందని పాఠశాల చైర్మన్ తుమ్మ లూర్ధుమరెడ్డి, డైరక్టర్ సరితలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ నుండి సెకండ రీ ఎడ్యుకేషన్ వరకు గ్రీన్‌ఉడ్ పాఠశాల సీబీఎస్ఈ కింద గుర్తింపు పొందింద న్నారు. పూర్తిస్థాయి సొంతభవనాలలో, అధునాతమైన ల్యాబరేటరీలు, పూర్తిస్థాయి కంప్యూటర్ వ్యవస్థ, సిబీఎస్ఈకి అవసరమైన మౌలిక వసతులు,అత్యున్నతమైన బోధన వసతులు, ఉన్నత ప్రమాణాలతో కూడిన బోధన సిబ్బందితో ఈగుర్తింపు సాధ్యమైందన్నారు. సీబీఎస్ఈ గుర్తింపుతో ఈ ప్రాంత విద్యార్థులకు, వారి త ల్లిదండ్రులకు ఎంతో మేలు జరుగుతుంద న్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ విలువలు, అత్యున్నతస్థాయి విద్యను అందు బాటులోకి తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. సీబీఎస్ఈ గుర్తింపు పొందిన పాఠశాల యజమాన్యాన్ని పలువురు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏ.వి కృష్ణారావు,ప్రిన్సిపల్ రాజారారెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ర్యాలీని జయప్రదం చేయాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీఎస్ యుటిఎఫ్ బలపరిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డి నామినేషన్ సందర్భంగా నేడు నల్లగొండలో నిర్వహించే ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్య క్షులు ఏ వెంకటాచారి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నాలుగు మండలాల బాధ్యులతో సమావేశం నిర్వహిం చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ సంఘం బలపరిచిన అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారని ఈ సందర్భంగా నల్గొండలో క్లాక్ టవర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందని,అనంతరం ఏర్పాటు చేయబోయే సమావేశం ఉంటుందని జయప్రదం చేయాలని కోరారు. నీతి,నిజాయితీ,పారదర్శకత, సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# బెల్ట్ షాపులు తనిఖీ చేసిన ఎస్ఐ

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం బెల్ట్ షాపులను ఎస్సై నాగరాజు బృందం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో శ్రీనివాస్ అనే వ్యక్తి వద్ద సుమారు 4 వేల రూపాయలు విలువ గల మద్యం బాటిల్ లను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీ కూడా చేపట్టినట్లు చెప్పారు.

### పెద్దగట్టు జాతరలో దుకాణాలకు

## ఈనెల 9 నుంచి స్థలాల కేటాయింపు



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరైన దురాజుపల్లి పెద్దగట్టు శ్రీలింగమంతుల స్వామి జాతరలో దుకాణాల నిర్వహణకు ఈనెల 9, 10, 11 తేదీలలో స్థలాలు కేటాయించేందంకు రశీదులు ఇవ్వనున్నట్లు వేలం పాట హక్కు దారులు మామిడి కిరణ్, పాల్వాయి లక్ష్మణ్ తెలిపారు. గురువారం పెద్దగట్టు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో రశీదులు పొందినవారు పైన పేర్కొన్న తేదీలలో సంప్రదించాలని కోరారు. నిర్ణయించిన తేదీ అనంతరం వస్తే స్థలం ఇవ్వబడదని స్పష్టం చేశారు. నిర్ణీత సమయానికి వచ్చి రశీదులు పొంది సహకరించాలని కోరారు. సంప్రదించవలసిన నెంబర్ 955399 8700. ఈ సమావేశంలో మండవ రాము, పాల్వాయి ప్రభాకర్, వినయ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : శాసనసభలో కుల గణన ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని హర్షిస్తూ గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు సంబరాలు జరుపుకున్నారు సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దృష్టితో కుల గుణన చేపట్టారు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ కల్పించి వారి అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవరకొండ వైస్ కమిటీ చైర్మన్ తగుళ్ల సర్వయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీపీ చలమల జగదీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, బీసీ సంఘం అధ్యక్షులు, రావుల సైదులు గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త నాగరాజు, పిఎసిఎస్ చైర్మన్ చలమల యాదవ రెడ్డి, మండలి లింగయ్య, బొమ్మ శ్రీనివాస్, రావుల భాస్కర్, వెంకట్ రెడ్డి, షేక్ మదర్న, వెలుగు యాదయ్య, శ్రీను, విజయ్, చిరంజీవి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***మోత్కూర్ :*** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం



లక్ష్మీనర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సుంకిశాల అనిల్, మెంట నర్సింహా, పల్లె బిక్షం,కూరెళ్ల శ్రీరాములు, పల్లపు సమ్మయ్య, కూరెళ్ళ నర్సింహా, కూరెళ్ల పక్కిర్, మెంట నగేష్, మెంట సురేష్, రాంపాక పరుశురాములు, కూరెళ్ల ముత్తయ్య, కూరెళ్ల సోమయ్య, ఇంద్రాల బిక్షం, మందుల లింగయ్య, మెంట రాజు, మెంట పక్కిర్, కూరెళ్ల సోమయ్య, కూరెళ్ల యాదయ్య, కళ్లెం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయి

### - దేవరకొండ ఏఎస్పి మౌనిక





నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : క్రీడలు స్నేహసంబంధాలను పెంపొందిస్తాయని దేవరకొండ ఏఎస్పి పి.మౌనిక అన్నారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన యువతేజం కార్యక్రమంలో భాగంగా గురువారం నేరేడుగొమ్ము మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో ఏఎస్పి పి.మౌనిక కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రధానంగా యువత సక్రమ మార్గంలో ఉండేందుకు క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము ఎస్సై సతీష్, ప్రధానోపాధ్యాయుడు లాలునాయక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పి.ఈ.టి.శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రీతంల చిత్రపటాలకు పాలాభిషేకం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్, మెంట నాగేష్,జిట్ట నరేష్, నిమ్మల రమేష్, సైదులు, యాదగిరి, గంధమల్ల ప్రవీణ్, ఎండి ఆయాజ్, ఎస్ కె.బాబర్, రమేష్ పాల్గొన్నారు.

## బాలల హక్కుల చట్టాల పై అవగాహన చేసుకోవాలి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు బాలల హక్కుల చట్టాలపై అవగాహన చేసుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, అనంతారం మహాత్మా జ్యోతిబ పూలే తెలంగాణ బి. సి వెల్ఫేర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె విద్యార్థులకు బాలల హక్కులు, లీగల్ సర్వీసెస్ యూనిట్ చిల్డ్రన్, మాదక ద్రవ్యాల వలన దుష్పలితాలు సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పిఒఎస్‌హెచ్ చట్టంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. పాఠశాలలో వసతులు, భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా సేవలు అందిస్తున్న పారా లీగల్ వాలంటీర్ల సేవలను సమీక్షించి తగు సూచనలు చేశారు.

## తప్పిపోయిన బాలుడుని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణ కేంద్రానికి మైనర్ బాలుడు తప్పిపోయిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం బుదవారం సాయంత్రం మునుగోడు మండల కేంద్రానికి చెందిన మైనర్ బాలుడు తల్లిదండ్రులకు చెప్పకుండా తప్పిపోయాడు. దీంతో తల్లి దండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి బాలుడి ఆచూకీ కోసం ఆటోలో మైకు ప్రచారం చేపట్టగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ మారింది.ఆచూకీ తెలిసినవారు సమాచార ఇవ్వాలని కోరారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు పోలీసు స్టేషన్‌లో కిడ్నాప్ కేసు నమోదు చేసి మైనర్ బాలుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రంగంలోకి దిగిన చండూరు సిఐ ఏ.వెంకటయ్య ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టి సిబ్బందితో కలిసి గురువారం ఫిర్యాదారులు ఇంటికి వెళ్ళి, ఇంటి చుట్టుప్రక్కల వేతికగా ఫిర్యాది ఇంటి ప్రక్కన గల వట్టికోటి నర్సింహా ఇంటి పైన బాలుడు గోడకు ఆనుకుని క్షేమంగా ఉన్నాడు.అది గమనించిన చండూరు సిఐ ఏ.వెంకటయ్య బాలుడుని యెత్తుకొని మంచి నీళ్లను త్రాగించి తల్లిదండ్రులకు అప్పగించారు. తప్పిపోయిన బాలుడి విషయములో చాలా చాక చాక్యంగా వ్యవహరించి తల్లిదండ్రులకు అప్పగించిన చండూరు సీఐ ఏ.వెంకటయ్యని నల్గొండ డిఎస్పీ కె.శివరాంరెడ్డి అబినందించారు. తప్పిపోయిన బాలుడిని అప్పగించడంతో తల్లిదండ్రులు పోలీస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఊపిరి పిల్చుకున్నారు.